**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,** **తేదీ : 26.11.2015**
గౌరవ ముఖ్యమంత్రి, **విజయవాడ**
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు త్వరితగతిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ...**

రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలలో కాంట్రాక్టు ఔట్‌సోర్స్ పద్ధతిలో పనిచేసే వారందరిని రెగ్యులరైజేషన్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కోరుతున్నది.

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో 15వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులుగా, మరొక 70వేలమంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరు కాక వివిధ ప్రభుత్వరంగ సంస్థలు, పథకాలు, సొసైటీలు, స్థానిక సంస్థలు, యూనివర్శిటీలలో 45వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులు, 1,75,000మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తం కలిపి 3లక్షల 5వేలమంది పనిచేస్తున్నారు. వీరంతా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వయసు పైబడి కుటుంబ భారాలు మోస్తున్నారు. తక్కువ వేతనాలొస్తున్నా ఎప్పటికైనా రెగ్యులర్ అవుతామనే ఆశతో పనిచేస్తున్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 17నెలలు అయినా ఇంతవరకు రెగ్యుల్ కాకపోవడంతో ఆందోళనతో వున్నారు.

ఈ పరిస్థితులలో 23.11.2015న మంత్రివర్గ ఉపసంఘం పిడుగుపాటులాంటి ప్రకటన చేసింది. కేవలం 9,338మంది కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే (న్యాయపరమైన చిక్కులు లేకుంటే) రెగ్యులరైజేషన్‌కు పరిశీలిస్తామని, 1993కు ముందు నియమించబడిన 3,124మంది కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి నెలకు రూ.8,000/-లు వేతనం ఇస్తామని ఆ ప్రకటనలో వుంది. 10వ పిఆర్‌సి ప్రకారం 4వ తరగతి ఉద్యోగి ప్రారంభవేతనం రూ.13,000/-లు. కాగా 22 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసిన వీరికి రూ.8,000/- వేలు ఇస్తామని చెప్పడం అత్యంత ద్రోహ పూరిత ప్రకటన.

రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోనే 13,671మంది కాంట్రాక్టు ఉద్యోగులున్నట్లు శాసనమండలిలోనే ప్రభుత్వం ప్రకటించింది. నేడు 9,338మందిని రెగ్యులరైజేషన్‌కు పరిశీలిస్తామని ప్రకటించడం ఆడిన మాటతప్పడమే. అలాగే 1993కి ముందు నియమించబడిన కంటింజెంట్ ఉద్యోగులు 27వేలమంది వున్నారు. కాగా ఈ సంఖ్యను కేవలం 3,124 చెప్పడం, వీరికి కూడా రూ.8వేలు వేతనం ఇస్తామని చెప్పడం ప్రభుత్వ వాగ్దానం భంగమే.

ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి